విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 10, జూలై 2025

ఉపాధి బిల్లులు ఇవ్వండి..

విశాలాంధ్ర-శింగనమల: మండల వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఉపాధి బిల్లులు కేంద్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని సిపిఐ మండల కార్యదర్శి యాదవ్ కోరారు. బుధవారం సిపిఐ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఉపాధి కార్మికులు పనిచేసి ఐదు వారాలు అవుతున్నా ప్రభుత్వం బిల్లులు విడుదల చేయకపోవడం బాధాకరం అన్నారు. ఉపాధి కార్మికులు ఏమి తిని బతుకుతారని మండిపడ్డారు. రెండు నెలలుగా వస్తున్న ఐదు వారాల బిల్లులు కార్మికుల అకౌంట్లో జమ కాకపోవడంతో ఖాళీ కడుపులతో ఎదురుచూస్తున్నారని, సకాలంలో వర్షాలు కురవక పనులు లేక పస్తువులతో అల్లాడుతున్నారని, ప్రభుత్వం కార్మికుల ఆవేదనను అర్థం చేసుకొని తక్షణమే ఉపాధి కార్మికుల అకౌంట్లో బిల్లులు జమ చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఉద్యమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు.

సిలిండర్ పేలి బంకు దగ్ధం

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: శెట్టూరు మండలం యాటకల్లులో మంగళవారం రాత్రి పొద్దుపోయాక కిరాణా కొట్టులో సిలిండర్ పేలి రూ.2 లక్షల సరుకు దగ్ధమైంది. అయితే ఆ సమయంలో కిరాణా కొట్టులో ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. స్థానిక ఎమ్మెల్యే సురేంద్ర బాబు యాటకలను గ్రామానికి వెళ్లి తక్షణ సహాయం కింద 10 వేల రూపాయలు అందించారు. ఆర్డీవోకు సమాచారం ఇచ్చి బాధితురాలికి ప్రభుత్వం నుంచి వచ్చే సహాయం అందించాలని ఎమ్మెల్యే ఆదేశించారు.

సొసైటీ చైర్మన్‌గా మల్లికార్జున

విశాలాంధ్ర-బొమ్మనహాళ్ : ఉద్దేహాళ్ సొసైటీ చైర్మన్లుగా కొత్తపల్లి మల్లికార్జున, కమిటీ సభ్యులు లేపాక్షి, మృతుంజయ్య శ్రీధరఘట్ట సొసైటీ చైర్మన్‌గా ఎర్రిస్వామి, కమిటి సభ్యులుగా రుద్రముని, మోహన్‌రెడ్డి నియామకమయ్యారు. రైతులకు సొసైటీల ద్వారా అన్ని విధాలుగా సహకరిస్తామని చెప్పారు.

ఇంటి గ్రేటెడ్ కోర్స్‌లకు ఆహ్వానం

విశాలాంధ్ర-జేఎన్టీయూఏ: జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం, బ్లెకింగ్ వర్సిటి (స్వీడన్) సంయుక్తంగా ఇంటి గ్రేటెడ్ కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు తెలిపారు. బీ.టెక్ కోర్సు మూడు సంవత్సరాలు జేఎన్టీయూ అనంతపురం కళాశాల క్యాంపస్ లోను, సంవత్సరం విద్యను బిటిహెచ్, స్వీడన్‌లో పూర్తి చేయాల్సి ఉంటుందని తెలిపారు. బీ.టెక్ డిగ్రీని జేఎన్టీయూ అనంతపురం, బి ఎస్. పట్టాను బ్లెకింగ్ వర్సిటి (స్వీడన్) ప్రధానం చేస్తుంది వీసీ పేర్కొన్నారు.ఎంఎస్. (మాస్టర్స్) ప్రోగ్రాంను బిటిహెచ్, స్వీడన్‌లో చేసే అద్భుత అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జె.ఈ.ఈ. ఈఏపిసెట్ ఆంధ్ర ప్రదేశ్‌లో, తెలంగాణలో అర్హత సాధించి ఉండాలని తెలిపారు. విదేశాల్లో ఉద్యోగం సంపాదించడానికి ఇక్కడి విద్యార్థులకు గొప్ప అవకాశమని తెలిపారు. రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య మాట్లాడుతూ ఈ కోర్సులో భాగంగా బీ.టెక్. (కంప్యూటర్ సైన్సు) , బీ.టెక్ (ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ ఇంజినీరింగ్) కోర్సులను అందిస్తున్నదని మాస్టర్ కోర్సును కూడా మరో రెండు సంవత్సరాల పాటు స్వీడన్‌లో అభ్యసించవచ్చునని తెలిపారు. మరిన్ని వివరాలకు 8008802558, 9989944533, 9441889732కు, జెఎన్టియు వెబ్‌సైట్‌ను సంప్రదించాలన్నారు.

సొసైటీలను అభివృద్ధి చేయండి

విశాలాంధ్ర-రాప్తాడు: ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీ సంఘాల అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేయాలని ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ సూచించారు. మరూరు బుక్కచెర్ల సొసైటీల చైర్మన్లుగా నియమితులైన మరూరు గోనుగుంట్ల గోపాల్ బుక్కచెర్ల బ్రహ్మానందరెడ్డిలు బుధవారం అనంతపురం క్యాంపు కార్యాలయంలో పరిటాల సునీత, శ్రీరాంలను కలిసి శాలువాతో సత్కరించి పుష్ప గుచ్ఛం అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు, ఖాతాదారులకు తక్కువ వడ్డీకే రుణాలు ఇప్పించాలని సూచించారు.

బాల్యంలో గర్భధారణ నివారిద్దాం

విశాలాంధ్ర-ఉరవకొండ : బాల్యంలో గర్భధారణను నివారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వజ్రకరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సర్దార్ వలి, పవన్ కుమార్ రెడ్డి తెలిపారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ప్రధాన మంత్రి మాతృత్వ సురక్ష కార్యక్రమం సందర్భంగా గర్భవతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గర్భిణీలకు ఉచితంగా పరీక్షలు భరోసా నాణ్యమైన ప్రసవ సంరక్షణను అందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు.

విద్యార్థులకు బస్సు ఏర్పాటు ..

విశాలాంధ్ర-పామిడి : మండలంలోని మాలమూల చివార గ్రామమైన కట్టకిందపల్లి విద్యార్థుల కోసం బుధవారం ఆర్టీసీ ఉచిత బస్సు ఏర్పాటు చేశారు. బస్సుకు టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడుయాదవ్ చేతుల మీదుగా పూజా కార్యక్రమం నిర్వహించగా, ఏపీఎస్ ఆర్టీసీ రీజనల్ చైర్మన్ పూల నాగరాజు రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. తదుపరి అదే బస్సులో కిందపల్లికి చేరుకున్నారు. వెంకట శివుడు మాట్లాడుతూ గ్రామానికి చెందిన టిడిపి నాయకులు పెరమసాని రామాంజనేయులు, ఈశ్వరయ్య, పెద్దిరెడ్డిలు విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని ఒత్తిడి తేవడంతో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, రీజనల్ చైర్మన్ పూలనాగరాజు దృష్టికి తీసుకెళ్లి ఆర్టీసీ ఆర్‌యంతో సంప్రదించి మంజూరు చేశారని వెల్లడించారు.

హక్కుల కోసం కృషి చేస్తా...

విశాలాంధ్ర-తాడిపత్రి : సామాన్య ప్రజల హక్కుల కోసం కృషి చేస్తానని హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్ ఆంధ్రప్రదేశ్ మహిళా అధ్యక్షురాలు కాకర్ల సరస్వతి చెప్పారు. బుధవారం పట్టణంలోని గన్నవారిపల్లి కాలనీలో ఉన్న హెచ్‌ఆర్‌ఏజే ఆంధ్రప్రదేశ్ మహిళా అధ్యక్షురాలు కాకర్ల సరస్వతి వైస్ ప్రెసిడెంట్ కురుపాటి కరుణాకర్ లను ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్పోక్ పర్సన్ గుర్రం నాగ రంగయ్య, అనంతపూర్ డిస్ట్రిక్ కన్వీనర్ మంగపట్నం శ్రీనివాసులు, తాడిపత్రి టౌన్ వైస్ ప్రెసిడెంట్ మహబూబ్ బాషాలు మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు.

పంట బీమా చేసుకోండి

విశాలాంధ్ర-నార్పల: మండల పరిధిలోని హెచ్ శోధన పల్లి, గంగనపల్లి గ్రామంలో పొలం పిలుస్తోంది నిర్వహించారు. పంటల బీమా ప్రీమియాన్ని చెల్లించి పంట నమోదు తప్పనిసరిగా చేసుకోవలన్నారు. కంది,వరి, మొక్కజొన్న,జొన్న, బజ్రా, ఆముదము, ఎర్ర మిరప, పత్తి, వేరుశనగ, దానిమ్మ, చీని, టమోటా రైతులు త్వరపడాలన్నారు. వ్యవసాయ అధికారి చెన్న వీరస్వామి మాట్లా వ్యవసాయశాఖలో అమలవుతున్న పథకాలను వివరించారు.

విద్యార్థులకు నగదు అందజేత

విశాలాంధ్ర-పామిడి : 10వ తరగతిలో అధిక మార్కులు సాధించిన 10మంది భవసర క్షత్రియ కుల విద్యార్థులకు రూ. వెయ్యి చొప్పున నగదు బహుమతి, జ్ఞాపిక పామిడి పట్టణంలోని డబ్బీదార్ ఫిర్కా భవసర క్షత్రియ సమాజ్ అధ్యక్షులు జె.శ్రీనివాసరావు చేతుల మీదుగా రుక్మిణి, పాండురంగస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా అందించారు. 45 మంది తమ కులస్థులైన పేద మహిళలకు దాతల సహాయంతో చీరలు కమిటీ సభ్యులు పంపిణీ చేశారు. కె.శ్రీనివాస రావు, రాజశేఖర్, జె.రవీంద్రనాథ్, దత్తు, జగని రవి పాల్గొన్నారు.

పెండింగ్ ఫీజు బకాయిలు విడుదల చేయాలి

11న మహా ధర్నా జయప్రదం చేయండి
ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న రూ.6400 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని, పేద విద్యార్థులకు పీజీ విద్యను దూరం చేసే జీవో నెంబర్ 77 రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో 11వ తేదీన కలెక్టరేట్ కార్యాలయం వద్ద జరిగే మహాధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.కుల్లాయిస్వామి పిలుపునిచ్చారు. బుధవారం నీలం రాజశేఖర్‌రెడ్డి భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ పూర్తి చేసుకున్న వారి సర్టిఫికెట్లు కళాశాల వారు ఇవ్వకుండా ప్రభుత్వం నుంచి ఫీజు రియంబర్స్మెంట్ డబ్బులు మా అకౌంట్‌కు జమ అయితేనే మీకు సర్టిఫికెట్లు అందజేస్తామని కళాశాల యాజమాన్యులు అంటున్నా రని ప్రభుత్వం విద్యార్థుల జీవితాలను దృష్టిలో పెట్టుకుని బకాయిలు విడుదల చేయాలన్నారు. పేద విద్యార్థులకు ఉన్నత చదువుల దూరం చేసే జీవో నెంబర్ 77 రద్దు చేయాలని కుల్లాయిస్వామి డిమాండు చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల సమయాన్ని పాత పద్ధతుల్లోనే కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనేయులు, జిల్లా సహాయ కార్యదర్శి వెంకట్ నాయక్, నగర అధ్యక్షులు మంజునాథ్, కోశాధికారి నాని, సహాయ కార్యదర్శి సమీర్, నాయకులు సాయి, బాబ్జాన్ తదితరులు పాల్గొన్నారు.

ఏఎన్ఎంల రీకౌన్సిలింగ్ వెంటనే నిలుపుదల చేయాలి

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: ఏఎన్ఎంల ట్రాన్స్‌ఫర్ల విషయంలో కౌన్సిలింగ్ నిర్వహించి ఆర్డర్స్ ఇవ్వకుండా నిలుపుదల చేయడం అన్యాయమని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జె.రాజారెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఏఐటియుసి అనుబంధమైన ఏపి గ్రామ వార్డు సచివాలయ హెల్త్ సెక్రటరీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాధికారి కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించి జిల్లా వైద్యాధికారికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ ఏఎన్ఎంల బదిలీ విషయంలో కౌన్సిలింగ్ నిర్వహించినా ఆర్డర్స్ ఇవ్వకుండా నిలుపుదల చేయడం అన్యాయం అన్నారు. వారికి అవసరమైన చోట సర్దుబాటు చేయడానికే రీకౌన్సిలింగ్ పెట్టాలని చూస్తున్నారని బహిరంగంగానే దుకాణం తెరిచారని ముడుపులకు కక్కుర్తి పడడం నీచమైన చర్య అనిఇ పేర్కొన్నారు.జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో జరిగే నీచమైన చర్యలపె కలెక్టర్ వెంటనే చొరవ తీసుకొని రీకౌన్సిలింగ్ నిర్వహించ కుండా మోదటి కౌన్సిలింగ్ ప్రకారం ఆర్డర్స్ ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రాజేష్‌గౌడ్, జిల్లా కార్యదర్శి రజిని, ఏఐటీయూసీ నగర కార్యదర్శి కృష్ణుడు, అధ్యక్షులు చిరంజీవి, రాజు, ఎ ఎన్ఎంఎస్ నాయకులు జైనాబ్, జయా, శకుంతలా, పద్మావతి, పవిత్ర,మాధవి తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల హక్కులను కాలరాస్తే పతనమే

కార్మిక సంఘాల సార్వత్రిక సమ్మె విజయవంతం

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం : కార్మికుల హక్కులను కాలరాస్తే ప్రభుత్వాలకు పతనం తప్పదని ప్రజా సంఘాల నాయకులు హెచ్చరించారు. బుధవారం ఎన్డీయే ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బుధవారం ఏఐటియుసి, సిఐటియు, ఐఎఫ్‌టియు, వైఎస్ఆర్‌టియు చేపట్టిన సార్వత్రిక సమ్మె జిల్లా వ్యాప్తంగా విజయవంతం అయింది. కృష్ణ కళామందిర్ నుండి టవర్ క్లాక్ సప్తగిరి సర్కిల్ మీదుగా అంబేద్కర్ విగ్రహం మీదుగా మున్సిపల్ ఆఫీసు వద్ద చేరుకొని నిరసన వ్యక్తం చేశారు. ప్రైవేటుకరణ ఆపాలని, నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి, కనీస వేతనం రూ. 26,000 ఇవ్వాలని, స్కీమ్ వర్కర్లు అందని రెగ్యులర్ చేయాలని కార్మికులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జె. రాజారెడ్డి మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను, స్వాతంత్ర ఉద్యమ చరిత్ర లేని మోడీ చట్టాలను రద్దు చేయడం దుర్మార్గంన్నారు. పాత కార్మిక చట్టాలను కొనసాగించాలన్నారు. అంబానీ, అదానీ వంటి కార్పొరేట్ శక్తులను పెంచి పోషిస్తున్నాడని విమర్శించారు. చంద్రబాబు ప్రభుత్వం 8 గంటల పని విధానాన్ని రద్దుచేసి 10 గంటల పనిని ప్రవేశపెట్టిందని, రాత్రులు మహిళలు పనిచేయాలని నిర్ణయించడం దారుణం అన్నారు ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిరుతల మల్లికార్జున మాట్లాడుతూ రైతులకు సంక్షేమ పథకాలు లేకుండ చేయడం సిగ్గు చేటన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ దేశ సంపదను కొల్లగొట్టిన 29 మంది కార్పొరేట్ దొంగలలో 28 మంది గుజరాత్ నుంచి వచ్చిన వారేనని వారంతా మోడీకి దత్తపుత్రులేనని పేర్కొన్నారు. ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు ఎస్.రాజేష్ గౌడ్ మాట్లాడుతూ మోడీ, అమిత్ షాలు కార్మిక చట్టాలను రద్దు చేసిన దేశద్రోహులన్నారు. త్యాగాల ఫలితంగా వచ్చిను. స్వేచ్ఛను హరించే హక్కు ఎవరికీ లేదన్నారు. మోడీ అప్రజాస్వామిక విధానాలను ధైర్యంగా ఎదుర్కోవాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఏఐటియుసి నగర అధ్యక్ష, కార్యదర్శి చిరంజీవి, వి. కృష్ణుడు, నాయకులు దుర్గాప్రసాదు, శివకుమార్, రాజు, సిఐటియు నాయకులు గోపాల్, ముత్తుజా వెంకట నారాయణ, రామ్ రెడ్డి, వైఎస్ఆర్‌టియు జిల్లా కార్యదర్శి శివారెడ్డి పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకించండి

విశాలాంధ్ర-గుంతకల్లు: కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలని ఏఐటీయూసీ, ఐఎఫ్‌టీయూ ఎల్ఐసి, పోస్టల్, బ్యాంకింగ్ యూనియన్ నాయకులు అన్నారు. బుధవారం పట్టణంలో దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా ఏఐటియూసీ, ఐఎఫ్‌టీయు, ఎల్ఐసి, పోస్టల్, బ్యాంక్, యూనియన్ నాయకులు కార్మికులు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొని జయప్రదం చేశారు. ఏఐటియూసీ మండల కార్యదర్శి ఈశ్వరయ్య ఐఎఫ్‌టీయు పట్టణ కార్యదర్శి తురకపల్లి రామాంజి అధ్యక్షతన ముఖ్య అతిథులుగా ఐ ఎఫ్ టీ యు జిల్లా కార్యదర్శి బీ సురేష్, హమాలీ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బి మహేష్, ఎల్ ఐ సీ యూనియన్ నాయకులు భానుతేజ,సీపీఐ నియోజక వర్గం కార్యదర్శి వీరభద్రస్వామి, సీపీఐ పట్టణ, గ్రామీణ కార్యదర్శులు గోపినాథ్ రాము పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండీ గౌస్ మద్దతు తెలిపి ప్రసంగించారు. 44 చట్టాలను నాలుగు కోడ్‌లుగా మార్చి కార్మికులపై ఉక్కుపాదం మోపడం దారుణం అన్నారు. 8 గంటల పని విధానాన్ని రద్దుచేసి 10 గంటల పని విధానాన్ని కొనసాగించాలని ప్రయత్నం చేస్తున్నారన్నారు. బీఎస్ఎన్ఎల్, పోస్టల్ డిపార్ట్మెంట్ బ్యాంకింగ్ ఎయిర్వేస్, ఎల్ఐసి తదితర ప్రభుత్వ సంస్థలన్నింటినీ కార్పోరేట్ శక్తులకు కేంద్ర ప్రభుత్వం అప్పగించాలని చూస్తున్నదని మండిపడ్డారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం ఇవ్వాలని, అలాగే స్కీమ్ వర్కర్స్‌ను ఉద్యోగులుగా గుర్తించాలని వారికి సమాన పనికీ సమాన వేతనం ఇవ్వాలని నాయకులు డిమాండ్ చేశారు కార్యక్రమంలో ఏఐటీయూసీ అధ్యక్షుడు టి.సురేష్, మండల కార్యదర్శి ఈశ్వరయ్య, ఏఐటియూసీ మండల సహాయ కార్యదర్శి రామాంజనేయులు ఐఎఫ్‌టీయు జిల్లా కమిటీ సభ్యులు, జిలాన్, సత్తార్ ఏఐటియూసీ మండల ట్రెజరర్ చిదంబరం దాసరి శ్రీనివాసులు ఏఐఎస్ఎఫ్ నాయకులు వినోద్, రోహిత్, సోమన్న, రవి, తదితర నాయకులు పాల్గొన్నారు.

లేబర్ కోడ్లను రద్దు చేయాలి

విశాలాంధ్ర-శింగనమల: పుట్లూరు మండలంలోని బి కే ఎం యు, సిఐటియుసి, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో లేబర్ ప్రాబ్లం రద్దు చేసి, కార్మిక చట్టాలను కొనసాగించాలని ప్రభుత్వ కార్యాలయాలను బంద్ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ, వ్యకాసం, జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి డి.పెద్దయ్య, సిపిఎం, పార్టీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు, సూరి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తరువాత కార్పొరేట్ ఏజెండాను నిర్ధాక్షిణ్యంగా అమలు చేస్తున్నారని, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని డిమాండ్ చేశారు. వ్యకాసం నియోజవర్గ అధ్యక్షులు పెద్దిరాజు, ఓబుళపతి, సాంగ్స్ ఓబులేసు, పెద్దయ్య, దేవరాజ్, దావీద్, భాస్కర్ రెడ్డి, నాగభూషణం, శ్రీనివాసులు, కులశేఖర్, నారాయణ, రాజశేఖర్, లక్ష్మన్న,లింగాల ఓబులేసు, ఈశ్వరయ్య పాల్గొన్నారు.

కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలు వద్దు

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండలంలోని అంగన్వాడి టీచర్ ఆశా వర్కర్ బుధవారం ఎమ్మార్వో కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తపరిచారు కార్మిక చట్టాలను కుదిరించి కార్మికు ల హక్కులను కాల రాయాలని చూస్తే మోడీ ప్రభుత్వానికి పతనం తప్పదని సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు లోకేష్ హెచ్చరించారు. కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ లీడర్ గోవిందమ్మ, అనురాధ, లలిత రూప తదితర అంగన్వాడి కార్యకర్తలు ,శ్రీరామ్ రెడ్డి వాటర్ వర్కర్స్ యూనియన్ నాయకులు బండి అశోక్, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు, జ్యోతి, నాగమ్మ, ఈశ్వరమ్మ, పాల్గొన్నారు.

కార్మిక చట్టాలను కొనసాగించాలి

విశాలాంధ్ర-కూడేరు: లేబర్ కోడ్స్‌ని రద్దు చేసి కార్మిక చట్టాలను కొనసాగించాలని మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పోస్ట్ ఆఫీస్, బ్యాంకులు రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బంద్ చేశ్యారు. సిపిఎం, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ కార్మిక కోడ్లు అమలులోకి వస్తే 8 గంటల పని దినం, కనీస వేతనాలు, సామాజిక భద్రత, సంఘం పెట్టుకొనుట హక్కు, సంఘాలు రిజిస్ట్రేషన్లు, సంఘాల గుర్తింపు సమిష్టి బేరసారల హక్కు, సమ్మె హక్కు ఆందోళనలు చేసే హక్కులు అన్నీ ప్రమాదంలో పడిపోతాయని పేర్కొన్నారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని , అవుట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కేంద్రంలో 8 వ రాష్ట్రంలో 12 వ వేతన సంఘం ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కరీం.. వీరప్ప. వెంకటేష్, అఖిలబారత. రైతు కూలీ సంఘం జిల్లా కోశాధికారి.రాయుడు. సంజప్ప. సిటీ నాయకులు రమణ మల్రాయుడు. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలి

విశాలాంధ్ర-తాడిపత్రి: కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు టి. రంగయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ పట్టణంలోని నంద్యాల రోడ్డులో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేసి, రాస్తారోకో చేశారు. టి.రంగయ్య మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికులను, స్కీం వర్కర్ని రెగ్యులర్ చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను, ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు రంగానికి బదిలీ చేయడం ఆపాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఏ. నాగరంగయ్య ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి గోపాల్, ఓబులేసు, ఎర్రప్ప, నాగార్జున మహిళా నాయకురాలు రాములమ్మ, మంగమ్మ, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

లేబర్ కోడ్లను ఉపసంహరించుకోవాలి

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం నుండి బస్టాండ్ ప్రధాన కూడలి వరకు బుధవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా తెచ్చి కార్మికులకు పనిగంటలను పెంచుతున్నదని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.కనీస వేతనం 26000 చెల్లించాలి స్కీములకు బడ్జెట్ పెంచాలి నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయా, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, ధరల పెరుగుదలను అరికట్టాలి, ఆహార వస్తువుల నిత్యావసరాలపై జీఎస్టీ ఉపసంహరించుకోవాలని డిమాండ్స్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బషీర్ అహ్మద్, సిపిఐ సీనియర్ నాయకులు జూటూరు బషీర్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డె రాముడు, సిపిఎం పట్టణ కార్యదర్శి మోహన్, సిఐటియు సీనియర్ నాయకుడు పెద్దన్న, సురేంద్ర మహాలక్ష్మి, జీనత్ పార్వతి తదితరులు పాల్గొన్నారు.

దోచుకునే విధానాలు మానుకోవాలి

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: శ్రమజీవులను దోచుకునే లేబర్ కోడ్లను రద్దు చేయాలని సమ్మె సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో పాల్గొని సిఐటియు జిల్లా అధ్యక్షురాలు నాగమణి అన్నారు. బుధవారం మండల కేంద్రలోని సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీ వర్కర్లు, యానిమేటర్లు, కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. ర్యాలీ నిర్వహించి బళ్లారి, కళ్యాణదుర్గం రహదారిపై మానవహారం ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వపై నిరసన నిరసన వ్యక్తం చేశారు. కార్మికులకు నష్టం జరిగే విధంగా ప్రవేశపెట్టిన కార్మిక వ్యతిరేక చట్టాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఓబులేసు, శ్రీనివాసులు, వన్నూరుస్వామి, అంగన్వాడీ వర్కర్లు, ఆశవర్కరు పాల్గొన్నారు.

కదిలిన కార్మిక లోకం

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ నియోజకవర్గంలో సమ్మె విజయవంతమైంది. కార్మికులను బానిసలుగా మార్చే లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని, చీకటి జీవోలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉరవకొండ కవిత హొటల్ సర్కిల్లో మానవహారంగా ఏర్పడి కేంద్ర ప్రభుత్వాన్ని వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విడపనకల్లు, వజ్రకరూరు మండల కేంద్రాల్లో కూడా పెద్ద సంఖ్యలో కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సిపిఎం పార్టీల నాయకులు ఏఐటియుసి, సిఐటియు అనుబంధ సంఘాల కార్మికులు పాల్గొన్నారు.

గర్జించిన కార్మిక లోకం

విశాలాంధ్ర-పామిడి: పామిడి పట్టణంలో బుధవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కార్మికులు కర్షకులు వారి హక్కుల కోసం సార్వత్రిక సమ్మె నిర్వహించారు. సిఐటియు అంగన్వాడి పంచాయతీ కార్మికులు వ్యవసాయ కూలీలు రైతులు ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు స్థానిక ఆర్టీసీ బస్టాండు నుంచి పెద్ద ఎత్తున ర్యాలీగా అంబేద్కర్ సర్కిల్ కు చేరుకొని మానవహారంగా ఏర్పడి నిరసనలు, నినాదాలతో గర్జించారు. సిపిఎం నాయకులు గుంతకల్ నియోజకవర్గం కార్యదర్శి బి. శ్రీనివాసులు, మండల సీనియర్ నాయకుడు అనిమిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్‌లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను కాలరాస్తూ కేవలం 4 లేబర్ కోడ్లను మాత్రమే జల మీదకు తెచ్చారని, ఆ నాలుగు కోడ్లను దేశంలో ఎక్కడా ప్రవేశ పెట్టలేదని మన రాష్ట్రంలో మాత్రం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం మోడీ అమీషాల మెప్పుకోసం ప్రవేశపెట్టి 8 నుంచి 10 గంటల వరకు పెంచిన దుర్మార్గపు పాలనని ఆగ్రహం వ్యక్తపరిచారు. విశాఖ ఉక్కు ఆంధ్ర హక్కుని ప్రైవేటీకరణ రద్దు చేస్తామని అధికారంలోకి రాగానే వాగ్దానాలు మారచి ప్రైవేటీకరణకు తోడ్పడుతుందని ఆవేదన వ్యక్త పరిచారు. కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ విధానాలను రద్దుచేసి కార్మికులకు శాశ్వత ఉద్యోగులుగా నియమించాలని కనీస వేతనం రూ. 26,000 మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. మోడీ విధానాల వల్ల దేశంలో నిరుద్యోగం, ద్రవ్యణం పెరిగిందని ఆరోగ్యం విద్య పౌర సేవలు అధ్యాయాలని, ఉద్యోగస్తులు పదవీ విరమణ చేస్తున్న వారి స్థానంలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించలేదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సమస్యలను పట్టించుకోవడంలేదని, గత ఏడాది తమ కార్మిక సంఘాలు 17 డిమాండ్ల పత్రాన్ని చేస్తే ఇప్పటివరకు వాటి ప్రసక్తే లేదన్నారు. మోడీ 11 ఏళ్ల పాలన అంతట పని గంటలు పెంచడం, కార్మిక హక్కులను హరించడం, సమ్మె హక్కులను అణిచివేయడం, కార్మికులు పోరాడి సాధించిన చట్టాలను నీరుగార్చిందని పేర్కొన్నారు. దేశ భవిష్యత్తును కార్పోరేటర్లకు అంకితం చేయడం ఇలాంటి చర్యలను నిలదీయడానికి కార్మికులు కర్షకులు ఐక్యం కావాలని లేకుంటే దేశాన్ని అమ్మేస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీకి చెందిన నాయకులు బి. శ్రీనివాసులు, అనిమిరెడ్డి ముత్యాలు, శివ,శంకర్, చంద్రమోహన్ రెడ్డి, తదితర నాయకులతో పాటు సిఐటియుకు చెందిన అంగన్వాడి పంచాయతీ వర్కర్స్ హమాలి ఆటో, భావాల నిర్మాణ కార్మికులు వ్యవసాయ కూలీలు విద్యార్థి ప్రజా సంఘాలు పాల్గొన్నారు.

కనీస వేతనం చెల్లించాలి

విశాలాంధ్ర-గుత్తి: దేశవ్యాప్త సమ్మెలో భాగంగా బుధవారం కార్మికుల సంఘం, సిపిఎం సిపిఐ సంస్థల ఆధ్వర్యంలో పట్టణంలో గాంధీ విగ్రహం కూడలి నుండి రాజీవ్ విగ్రహం కూడలి వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం సభ నిర్వహించారు. కార్మిక వ్యతిరేక నాలుగు కార్మిక లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలని, కనీస వేతనం నెలకి రూ.26 చెల్లించాలని, కాంట్రాక్టు కార్మికులను స్కీం వర్కర్‌ని రెగ్యులర్ చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు రంగానికి బదిలీ చేయడం ఆపాలని, జాతీయ ఆస్తుల అమ్మకాన్ని నిలిపివేయాలని, ఉపాధిని ప్రాథమిక హక్కుగా చేయాలి ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి నిర్మల, రైతు సంఘం నాయకులు రామకృష్ణమహిళా సంఘం నాయకులు రేవతి, కవిత, కార్యదర్శి మల్లికార్జున, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుల రమేష్, డీవైఎఫ్ఐ నాయకులు అశోక్,అలీ,చందు, మున్సిపాలిటీ నాయకులు అధ్యక్షులు సూర్యనారాయణ, కార్యదర్శి రామాంజి, మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం సంఘం రాజు, అంగన్వాడి కార్యకర్తలు శోభ, నాగరత్న, పార్వతి, ఆశ కార్మికులు రోజ, విజయలక్ష్మి, జడ్ వీరారెడ్డి కాలనీవాసులు, బిసి కాలనీ కాలనీవాసులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులకు జీతాలు పెంచాలి

విశాలాంధ్ర-నార్పల: మున్సిపల్ కార్మికులకు చెల్లిస్తున్న విధంగా పంచాయతీ కార్మికులకు 21 వేల జీతం చెల్లించాలని, వెట్టి చాకిరీ తగదని, గుర్తింపు కార్డులు బిఎఫ్ ఐ ఏ టీ రవాణా సంస్థలకు ఆర్థిక సహాయం సంబంధించి 6 నం.. క్రితం జారీ చేసిన 132 142 680 జీవోలు అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి నల్లప్ప కోరారు.లేబర్ కోర్స్ రద్దు, కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ వారిని పర్మినెంట్ చేయాలి, ప్రభుత్వ సంస్థలను పరిరక్షించాలని, ప్రైవేట్ రిజర్వేషన్లు అమలు, 2015, 23లో హైకోర్టు ఇచ్చిన తీర్పులను అమలు చేయాలని, ఈ సమస్యల పరిష్కారం కోసం పంచాయతీ అఫీస్ దగర నుండి గాంధీ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి రామాంజనేయులు, అంగన్వాడి మండల కార్యదర్శి శ్రీదేవి అంగన్ వాడీ పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com కర్నూలు, గురువారం 10, జూలై 2025

ఎగసిపడిన కార్మికుల .. ఆగ్రహ జ్వాల

▶ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాల అమలు దారుణం ▶ చట్టాలకు తూట్లు పొడుస్తున్న కేంద్రం ▶ హామీలన్నీ నీటిపాలు..

▶ కనీస వేతనం అమలు చేయాల్సిందే ▶ పేదలపై మోపు.. కార్పొరేట్‌లకు పట్టం ▶ కదంతొక్కిన ప్రజా సంఘాలు

కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను రద్దు చేయాలి..

చేతి వృత్తిదారుల రాష్ట్ర అధ్యక్షుడు జింకా చలపతి

విశాలాంధ్ర-ధర్మవరం: కేంద్ర ప్రభుత్వం తీసుకున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను వెంటనే రద్దు చేయాలని చేతి వృత్తిదారుల రాష్ట్ర అధ్యక్షుడు జింకా చలపతి, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు, సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్, ఏఐటియుసి నాయకులు ఎర్రం శెట్టి రమణ పేర్కొన్నారు. బుధవారం వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా తెచ్చి కార్మికులకు పనిగంటలను పెంచుతున్నదని వెంటనే వీటిని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనం 26,000 అమలు చేయాలని, కేంద్ర కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు కలిసి సంయుక్తంగా దేశ వ్యాప్త సమ్మెకు పిలుపు ఇచ్చినట్లు తెలిపారు. అందులో భాగంగానే బుధవారం ధర్మవరం పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్ నందు నిరసన కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుడగ వెంకటనారాయణ, జిల్లా గౌరవ అధ్యక్షులు గుర్రం వెంకటస్వామి, చెన్నంపల్లి శ్రీనివాసులు, మీటర్ రీడర్స్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్, నియోజకవర్గ కార్యదర్శి దస్తగిరి, ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రిషన్ కార్మిక సంఘం అధ్యక్షులు, కార్యదర్శి, గోవిందరాజులు,లక్ష్మీనారాయణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి అంజనేయులు, తాజుద్దీన్, కార్మికులు రామకృష్ణ,సుబ్బు, మసూద్, సురేంద్ర, ఓబులేసు, చిన్న, జనార్ధన్, మహిళా సమాఖ్య లీడర్స్ లలితమ్మ,లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

బీమా చట్ట సవరణ బిల్లును తీసుకురావద్దు..

విసలాంధ్ర-కదిరి టౌన్: సిబ్బంది సమ్మె కార్యక్రమంలో ఎల్ఐసి సంఘం ఉమ్మడి అనంతపురం జిల్లా కార్యదర్శి కార్యదర్శి ప్రభుత్వ రంగ సంస్థలను, కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసే కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ దేశ వ్యాప్తంగా జరిగిన సమ్మెలో భాగంగా కదిరి జీవిత భీమా ఉద్యోగులు బుధవారం సమ్మె చేశారు. ఉద్యోగుల సంఘం అధ్యక్షులు గంగాధర్ ఆధ్వర్యంలో స్థానిక కార్యాలయం ఎదుట దేశవ్యాప్త పిలుపుమేరకు జరిగిన సమ్మె కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో బీమా చట్టాల సవరణ బిల్లును ప్రవేశపెట్టనున్నారని, ఈ ఆలోచన విరమించాలని డిమాండ్ చేశారు. ఎల్ఐసిలో ప్రభుత్వం తన వాటాలను ఉపసంహరించుకునే కార్యక్రమం మరోమారు చేపట్టనున్నదని, దీని వల్ల సంస్థకు, పాలసీదారులకు ఏ రకమైన ప్రయోజనం లేదని ఆయన పేర్కొన్నారు. బీమా ప్రీమియంలపై భారంగా మారిన 18 శాతం జీఎస్టీని తగ్గించాలని ఆయన కోరారు. సంస్థలో పని భారం బాగా పెరిగిందని, 3,4 తరగతుల సిబ్బంది కోసం రిక్రూట్మెంట్ తక్షణం చేపట్టాలన్నారు. దేశంలో రాజస్థాన్, మరో నాలుగు రాష్ట్రాలు కొత్త పెన్షన్ విధానానికి స్వస్తిపలికి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తున్నాయని, ఎల్ఐసి లో కూడా అందరికీ పాత పెన్షన్ విధానమే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమం లో యూనియన్ నాయకులు అన్నపూర్ణ, హేమావతి, రఘునాథ్ రెడ్డి,రామ కృష్ణ, పద్మనాభ రెడ్డి, కృష్ణరావు ,నరేష్, శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీటీ సమస్యపై ముఖ్యమంత్రిని అడ్డుకుంటాం..

విశాలాంధ్ర-కొత్తచెరువు: ఆర్డీటీ సమస్యపై ముఖ్యమంత్రిని కలవనీయకపోవడం చాలా అన్యాయమని ఆర్డీటీ పరిరక్షణ జేఏసీ కన్వీనర్ సాకే హరి మండిపడ్డారు.బుధవారం కొత్తచెరువు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు జేఏసీ ఆధ్వర్యంలో మోకాళ్ళ మీద కూర్చొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సాకే హరి మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం ఆర్డీటీకి వెంటనే ఎఫ్ సిఆర్ఏ రిజిస్ట్రేషన్ చేయాలని కోరినా.. కలెక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరం అన్నారు. కూటమి ప్రభుత్వంలో పరదాలు, ఆంక్షలు అడ్డంకులు అరెస్టులు ఉండనే ఉండవని గొప్పలు చెబుతూనే పేదల ఆర్డీటీ అంశంపై అర్జీ ఇస్తామంటే అనుమతించకపోవడం సిగ్గుచేటన్నారు రేపు ముఖ్యమంత్రి పర్యటనలో ఆర్డీటీ పరిరక్షణ జేఏసీ సమక్షంలో సేవ్ ఆర్డీటీ అంటూ వినతి పత్రం ఇవ్వాలనుకున్నామని ఆపాలని చూస్తే ముఖ్యమంత్రి పర్యటన అడ్డుకోవడానికి సిద్ధపడతామన్నారు. అందుకోసం కొత్త చెరువు లోని అంబేద్కర్ విగ్రహం దగ్గరకు గురువారం 10 గంటలకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ సామాజిక వర్గాలు ఆర్డీటీ లబ్ధిదారులు వివిధ కుల ప్రజా సంఘాల నాయకులు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాల మహానాడు సోదనపల్లి రామాంజనే యులు, ఎమ్మెస్ ఎఫ్ రవి. దళిత సమైక్య నారాయణ. సమతా సైనిక్ దళ్ సుగమంచి శ్రీనివాసులు.జై భీమ్రావు పార్టీ ఊటుకూరు నాగరాజు, అంబేద్కర్ సేన గోపాలకృష్ణ, శశిధర్, జేఏసీ నాయకులు రామకృష్ణ, రాకెట్ల, పాల్గొన్నారు.

సమష్టి కృషితో ఆలయ ఆదాయ వనరుల పెంపునకు కృషి

విశాలాంధ్ర-కదిరి: ఖాద్రీశుని బృగు తీర్థం సుందరీకరణపై అధికారులు, పట్టణ ప్రముఖులతో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆర్డీఓ వివిఎస్ శర్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రసాదం స్కీమ్ ద్వారా హిందూ దేవాలయాల సంరక్షణలో భాగంగా బృగుతీర్థం (కోనేరు)ను ఇంటర్ నేషనల్ సంస్థ ద్వారా నాణ్యమైన పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. త్వరలో చేపట్టబోయే పనులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారావివరించారు. ఖాద్రీశుని ఉత్సవా లకు దేశ వ్యాప్తంగా ప్రాధాన్యత కలదని, ఆలయ ఆదాయ వనరుల పెంపునకు సమిష్టి కృషి చేద్దామని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు పార్థసారథి ఆచార్యలు, నరసింహ ఆచార్యలు, తహసిల్దార్ మురళీకృష్ణ, మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్, ఈవో శ్రీనివాస్ రెడ్డి, మాజీ టెంపుల్ చైర్మన్ రెడె ప్పశెట్టి, పాల్గొన్నారు

నేడు ట్రాఫిక్ మళ్లింపు

విశాలాంధ్ర-కొత్తచెరువు: ఈనెల 10న గురువారం, ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ట్రాఫిక్ మళ్లింపులు చేపట్టినట్లు పోలీసు తెలిపారు. ధర్మవరం వైపు నుండి వచ్చే వాహనాలు కేసాపురం వద్ద నుండి మైలసముద్రం, నారేపల్లి, బుచ్చయ్య గారిపల్లి, కర్ణాటక నాగేపల్లి వైపు వెళ్లాలన్నారు. పెనుగొండ నుండి వచ్చే వాహనాలు సాయి నగర్ క్రాస్ నుండి, జగరాజు పల్లి, జగరాజు పల్లి క్రాస్, బడే నాయక్ తాండ, బీడుపల్లి, బ్రాహ్మణపల్లి గణేష్ సర్కిల్ చిత్రావతి బైపాస్ నుండి వెళ్లాలన్నారు. గోరంట్ల వైపు నుండి వచ్చే వాహనాలు కూడా జగరాజు పల్లి క్రాస్ నుండి బడే నాయక్ తాండ బీడిపల్లి బ్రాహ్మణపల్లి వైపు చిత్రావతి బైపాస్ కర్ణాటక నాగేపల్లి వైపు వెళ్లాలన్నారు. ముదిగుబ్బ వైపు నుండి వచ్చే వాహనాలు నాగనంద ఆశ్రమం నుంచి, జాన్కంపల్లి కర్ణాటక నాగేపల్లి, వైపు వెళ్లాలన్నారు. కదిరి వైపు నుండి వచ్చే వాహనాలు కూడా కర్ణాటక నాగేపల్లి వైపు వెళ్లాలన్నారు. తాత్కాలికంగా కర్ణాటక నాగేపల్లి చిత్రావతి బ్రిడ్జి దగ్గర బస్టాండ్ ఏర్పాటు చేశామని వాహనదారులు సహకరించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

11 నుంచి మంత్రి పాదయాత్ర

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం పట్టణంలో మంత్రి సత్య కుమార్ యాదవ్ ఈనెల 11వ, 12వ, 13వ తేదీలలో మూడు రోజులపాటు పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గ మంత్రి ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయం ఏడు గంటలకు తిక్క స్వామి శివాలయం వద్ద నుంచి ప్రారంభమవుతుందని తెలిపారు. పదవి కాదు బాధ్యత గుర్తుచేసే పాదయాత్రగా వారు తెలిపారు. ఒక సంవత్సరం ప్రజాపాలన జరిపిన మంత్రి ప్రతి గుండెను తడిపే ప్రజాయాత్రతో మీ ఇంటి వద్దకు రానున్నారని తెలిపారు. ఈ పాదయాత్రలో అభివృద్ధిపై వివరణతో పాటు మీ సమస్యలను నేరుగా వినే అరుదైన అవకాశం ఉందని వారు తెలిపారు. జూలై 11వ తేదీన ఉదయం 7 వ వార్డు ,ఆరవ వార్డు, 17వ వార్డు ఉంటుందని, సాయంత్రం నాలుగు గంటలకు 18 వ, 19వ, 20వ వార్డులు, అదేవిధంగా జులై 12వ తేదీన 22వ వార్డు, 21వ, 24 వ, 36వ, 38వ, 39వ వార్డులు ఉంటుందని, తదుపరి జూలై 13 వ తేదీన 37 వ వార్డు, 35వ, 34వ, 8వ, 9వ, పదవ వార్డులలో ఈ పాదయాత్ర కొనసాగుతుందని తెలిపారు.

సింగిల్ విండో అధ్యక్షునికి సన్మానం

విశాలాంధ్ర-అగళి : అగళి మండల సింగిల్ విండో అధ్యక్షునిగా ఎంపికైన మాజీ మండల పార్టీ కన్వీనర్ కుమార స్వామిని, మండల క్లస్టర్ ఇంచార్జ్ శివకుమార్ ను మండల టీడీపీ నాయకులు బుధవారం ఘనంగా సన్మానిం చారు. మాజీ మండల ప్రధాన కార్యదర్శి రాజు, మాజీ సర్పంచ్ లింగన్న కరియన్న, మంజునాథ్, మల్లేష్ పాల్గొన్నారు.

సుపరిపాలన చంద్రబాబుతోనే సాధ్యం

విశాలాంధ్ర-రొళ్ల: ఎమ్మెల్యే ఎమ్.ఎస్ రాజు,తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు మండలంలోని జి.ఎన్ పాళ్యం,గ్రామంలో 122వ బూత్‌లో, కాకి, వన్నార్లహళ్లి గ్రామాల్లో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం సుపరిపాలనకు సంబంధించి కరపత్రాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు అందించి వాటి గురించి వివరించారు. చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఉత్తమ పరిపాలన అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తనయుడు సందేశ్ మోక్షజ్ఞ,మడకశిర మార్కెట్ యార్డ్ చైర్మన్ బి.ఎస్ గురుమూర్తి,తెదేపా మండల కన్వీనర్ జీ.కే ఈరన్న, సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి కుంచిటిగా వక్కలిగా సాధికార కన్వీనర్ వి.యం పాండురంగప్ప, పాల్గొన్నారు.

బూత్ లెవెల్ అధికారులకు శిక్షణ

విశాలాంధ్ర-ధర్మవరం: భారత ఎన్నికల సంఘం - ఇండియా ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డెమోక్రసీ అండ్ ఎలక్షన్ మేనేజ్మెంట్ ఆదేశాల మేరకు పట్టణంలోని ఆర్డీఓ సమావేశ మందిరంలో జిల్లాలోని 160 ధర్మవరం అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్నికల జాబితా నిర్వహణపై శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఆర్డీఓ మహేష్ ఆదేశాను ప్రకారం జూలైలో 8వ, 9వ, 10వ, 11వ, 15వ,16 వ తేదీలలో శిక్షణ నిర్వహిస్తున్నట్లు డిఏఓ కతిజున్ కుబ్రా తెలిపారు. బ్యాచ్ కి 50 మంది చెప్పిన ఆరు బ్యాచుల ప్రకారం శిక్షణ ఉంటుందన్నారు. బిఎల్ఓలకు శిక్షణా తరగతుల యందు ఆన్లైన్ ద్వారా నిర్వహించడం అయినదని తెలిపారు. ఓటర్ల నమోదు తొలగింపులు, సవరణ తదితర విషయాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించామన్నారు. తప్పులు లేని ఓటరు జాబితా తయారు చేయుటలో బిఎల్ఓ లు కీలకపాత్ర వహించాలని తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన ప్రాథమిక అంశాలపైన రాజ్యాంగంలో గల అధికరణాలను ప్రజా ప్రాతినిధ్య చట్టం ఎన్నికల నమోదు చట్టం తదితర చట్టాలలోని ముఖ్యమైన సెక్షన్ల గురించి అవగాహన కల్పించామన్నారు. ఎన్నికలకు సంబంధించిన వివిధ ఫారాలను భర్తీ చేసే విధానం, ట్రైన్స్ విచారణ నిర్వహించే విధానం విసదీకరించడం జరిగిందని తెలిపారు. ఎన్నికలకు ముందు ఎన్నికల సమయంలో ఎన్నికల తదనంతరం బిఎల్వోలు ఏ విధమైన విధులు నిర్వహించాలో కూడా పూర్తిగా వివరించడం జరిగిందని తెలిపారు. ఎన్నికల కమిషన్ ప్రతి సూచనలను తప్పక పాటించాలని తెలిపారు. కార్యక్రమంలో ఎన్నికల ఉప తాసిల్దార్ ఈశ్వరయ్య, ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ రాఘవరెడ్డి, ఎన్నికల కార్యాలయ ఆపరేటర్లు, 50 మంది బిఎల్వోలు పాల్గొన్నారు.

కార్మికుల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలు

విశాలాంధ్ర-గోరంట్ల: మండలంలోని బూదిలి, కియా అనుబంధ సీట్ల ఫ్యాక్టరీలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఫ్యాక్టరీ కార్మికులు సార్వత్రిక సమ్మెలో పాల్గొన్నారు. ముఖ్య అతిథి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ రాజ్యాంగబద్ధంగా కార్మిక సంఘాలు కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేయడం దుర్మార్గమని కార్మిక చట్టాల రద్దు ఉపసంహరించుకోవాలని అన్నారు. అంగన్వాడి, ఆశ, స్కీమ్ వర్కర్ల కనీస వేతనాలతో పాటు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 26 వేల రూపాయల వేతనం ఇవ్వాలన్నారు. మోడీ ప్రభుత్వం కార్పోరేట్లకు దాసోహం ఊడిగం చేస్తుంద ఆరోపించారు. ఫ్యాక్టరీలో పని చేస్తున్న కార్మికులకు కూడా ఏమాత్రం కూడా కార్మిక చట్టాలు అమలు కావడం లేదన్నారు. రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం మహిళలతో రాత్రి సమయాల్లో కూడా పని చేసుకునే విధంగా జారీ చేసిన జీవోలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గోరంట్ల సిపిఐ మండల నాయకులు సుధాకర్, కిష్టప్ప, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఆంజనేయులు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు రమణ, కమల్ భాష ఫ్యాక్టరీ కార్మికులు పాల్గొన్నారు

లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి

విశాలాంధ్ర-కదిరి: మోదీ సర్కార్ తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలంటూ కదిరిలో ఎర్ర జెండా చేత పట్టి కామ్రేడ్స్ కదం తొక్కారు. బుధవారం ఏఐటియుసి తాలూకా అధ్యక్షులు మధు నాయక్ ఆధ్వర్యంలో ఆర్అండ్‌బి కార్యాలయం నుండి అంబేద్కర్ కూడలి, టవర్ క్లాక్ మీదుగా ఆటో ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ 2014లో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సంపద సృష్టికర్తలైన కార్మికుల వినాశనానికి కార్పొరేట్ శక్తులతో కుమ్మక్కై నాలుగు లేబర్ కోడ్‌లు తెచ్చిందని, రైతులకు వ్యతిరేకంగా మూడు నల్ల చట్టాలు తీసుకువచ్చే ప్రయత్నం చేసిన ఎన్డీఏ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున తిరుగుబాటు రావడంతో కేంద్ర ప్రభుత్వం తాత్కాలికంగా చట్టాలు ఉపసంహరించుకుందన్నారు. లేబర్ కోడ్లను రద్దు చేయని పక్షంలో కార్మికులు కర్షకులు యువత భవిష్యత్తులో మరిన్ని పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. వ్యకాసం జిల్లా అధ్యక్షులు కదిరప్ప, డీహెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు అంజన్ బాబు, సిపిఐ తాలూకా కార్యదర్శి నల్లజోడు పవన్, సిపిఐ పట్టణ కార్యదర్శి లియాకత్, మనోహర్, అదెప్ప, రామ్మోహన్ వెంకటరమణ చంద్ర కృష్ణ నాగభూషణం పాల్గొన్నారు.

వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-తనకల్లు : అసంఘటిత కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం దేశవ్యాప్త సమ్మెలో భాగంగా సిపిఐ, సిపిఎం అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వద్ద నుండి భారీ ర్యాలీ చేపట్టారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలను మూసివేయించి జాతీయ రహదారిపై మానవహారం ఏర్పాటు చేశారు. దేశంలోని కార్మికులకు అందరికీ 25 వేల కనీస వేతనం, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం, కార్మికుల చట్టాలను నిర్వీర్యం చేసే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలన్నారు. విద్యుత్తు రవాణా బ్యాంకులు ఇన్సూరెన్స్, స్టీల్ ఫ్యాక్టరీ ప్రైవేటీకరణను ఆపాలన్నారు. సిపిఐ మండల కన్వీనర్ రెడ్డప్ప రైతు సంఘం చౌడప్ప యాదవ్, సిపిఎం నాయకులు వివి రమణ, సిపిఎం మండల కన్వీనర్ శివన్న వేమన్న రవి సుగుణమ్మ శ్రీనివాసులు పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మె విజయవంతం

విశాలాంధ్ర-ధర్మవరం: దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ధర్మవరంలో విజయవంతం అయింది. ధర్మవరంలో ప్రజా సంఘాల కార్మికులు, కర్షకులతో పాటు, స్కీం వర్కర్లు, విద్యార్థి సంఘాలు, చేనేత కార్మికులతో, సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి, ఎన్టీఆర్ సర్కిల్లో బహిరంగ సభ ఏర్పాటు చేశారు. సిఐటియు మండల కన్వీనర్ జే వి రమణ, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు డాక్టర్ ఆదిశేషు, ఏ పీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాలపల్లి పెద్దన్న, సిపిఎం సీనియర్ నాయకులు ఎస్హెచ్ భాష ,సిఐటియు మండల కో కన్వీనర్ టి,అయూబ్ ఖాన్, డి, చంద్రకళ, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు, మారుతి ,పి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు నరేంద్ర, మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారంగా సమాన పనికి సమానమేత్రం ఇవ్వాలని,కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని, కాంట్రాక్ట్ ఔర్సోర్సింగ్ విధానం రద్దు చేసి కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం ఆపాలని డిమాండ్ చేశారు. పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, ఉపాధి హామీ కార్మికులకు 200 రోజులు పని దినం కల్పించాలని, రూ.600ల కూలి ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో బొగ్గు నాగరాజు, జయ, అనిల్, ఏం బాబు, ఈశ్వరయ్య, నరేష్, ఖాదర్ బాషా, హరి, అరుణ, వేదవతి ,గంగా రత్న, చిట్టెమ్మ ,యాదవ్ వీధి సరస్వతి, చౌడమ్మ, జయమ్మ, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

ఆర్టీసీ నాయకుల సంఘీభావం



విశాలాంధ్ర-ధర్మవరం: దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సంఘీభావంగా ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుతో ధర్మవరం డిపోలో ఎర్ర బాడ్జీలతో ఎట్లా యూనియన్ నాయకులు నాగార్జున రెడ్డి, డిపో అధ్యక్ష కార్యదర్శులు తిరుమలేశు, ముస్తఫా, ఏ డి సి మల్లికార్జున, నాయకులు లక్ష్మన్న రామకృష్ణ బాబు నిరసన తెలియజేశారు ఉద్యోగ భద్రత కల్పించడానికి చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ, వాటాల ఉపసంహరణ, అమ్మకం లాంటివి వెంటనే నిలిపివేయాలని, కనీస వేతనాన్ని 26 వేలుగా నిర్ణయించాలని, ప్రతి ఐదేళ్లకు ధరల స్థాయికి అనుగుణంగా వేతనాలను పెంచాలని, ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని, నగరాలలో కూడా నిరుద్యోగులకు ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని కోరారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో విఫలం

విశాలాంధ్ర-కొత్తచెరువు : కార్మికులు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని, సిఐటియు జిల్లా నాయకులు రామకృష్ణ, తెలిపారు. సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం అంగనవాడీ ఉద్యోగులు ఆశా కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. సంఘటిత అసంఘటిత రంగాలలో కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనాలు అమలు తక్షణమే చేయాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు ప్రాంతీయ కార్యదర్శి అంజి, మండల కార్యదర్శి ముత్యాలు, సిఐటియు నాయకులు శంకర్ రెడ్డి, భాష, అంగనవాడి ఉద్యోగులు ఉమాదేవి, షర్మిల, సరస్వతి, సుధా, పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

కార్మికులు, రైతులకు న్యాయం చేయాలి

విశాలాంధ్ర-బత్తలపల్లి: సిపిఐ, ఏఐటియుసి, సిఐటియు, కార్మిక సంఘాలు సంయుక్తంగా బుధవారం బత్తలపల్లి నాలుగు రోడ్ల కూడలి వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ ఆశా వర్కర్స్‌కు కనీస వేతనం ఇవ్వాలని, రైతుల బ్యాంకు రుణాలు అన్ని మాఫీ చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కమతం కాటమయ్య, అంగన్వాడి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సోమరి వాసంతి, సిపిఐ మండల కార్యదర్శి బందల వెంకటేష్, సిఐటియు మండల కన్వీనర్ ఎస్ నరసింహులు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి గోగుల చిన్న పెద్దన్న, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బత్తల నాగభూషణ, రైతు సంఘం మండల అధ్యక్షుడు ఎస్ సత్యప్ప, సిపిఐ కార్యవర్గ సభ్యుడు హమాలి వెంకటేష్, వెంకట రాముడు, ఎస్ నారాయణ, రమీజా, రాందాసు, పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో విఫలం

విశాలాంధ్ర-సోమందేపల్లి : సిపిఐ, వామపక్ష పార్టీల ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమందపల్లి తాసిల్దార్ ఆఫీస్‌లో సీనియర్ అసిస్టెంట్ యశస్విని మేడమ్‌కి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. వ్యకాసం, ఏఐటీయూసీ, సిపిఐ ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాలుగు లేబర్ కోట్లుగా మార్చి కార్పొరేట్లకు పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తున్నాయన్నారు. 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని, ఈఎస్పీఎఫ్ అమలు చేయాలని, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులకు పర్మెంట్ వర్కర్లుగా గుర్తించాలని తెలిపారు కార్యక్రమంలో వ్యకాసం జిల్లా అధ్యక్షులు బాలస్వామి, ఏఐటిసి జిల్లా సహాయ కార్యదర్శి రమేష్ .సిపిఐ మండల కార్యదర్శి రాజగోపాల్, సహాయ కార్యదర్శి అంజనమ్మ, చాంద్బాషా, గంగరాజు, శ్రీకాంత్. పాల్గొన్నారు.

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో..

విశాలాంధ్ర-పెనుకొండ: ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి రమేష్ ఆధ్వర్యంలో సమ్మె చేపట్టారు. కార్మిక వ్యతిరేక చర్యలను వ్యతిరేకిస్తూ రాస్తారోకో నిర్వహిచారు. అనంతరం రమేష్, మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్ లువెంటనే రద్దు చేయాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ స్కీం వర్కర్లు మున్సిపల్ కార్మికులు, అంగనవాడి, ఆశ ,మధ్యాహ్నం భోజన కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని, కనీస పెన్షన్ 10 వేలు తగ్గకుండా ఇవ్వాలన్నారు. సిపిఐ డివిజన్ కార్యదర్శి శ్రీరాములు, ఏఐటీయూసీ జిల్లా నాయకులు గౌస్ లాజం, ఏఐటీయూసీ మండల నాయకులు క్రిష్టప్ప, మల్లికార్జున, వెంకటేష్, నగర పంచాయతీ కార్మికుల యూనియన్ నాయకులు కరణ్, బావక్క, గజేంద్ర, మనీ పాల్గొన్నారు.

కనీసం వేతనం అమలు చేయాలి

విశాలాంధ్ర-రొళ్ల : మండల కేంద్రంలో బుధవారం సిఐటియు కన్వీనర్ ఇందిరమ్మ ఆధ్వర్యంలో కార్మికులకు కనీసం వేతనం అమలు చేయాలి ధర్నా చేపట్టారు. వినతి పత్రం సీనియర్ అసిస్టెంట్ ఉమా మంజునాథ్ అందజేశారు. నాలుగు లేబర్ చట్టాలను రద్దు చేయాలని, విద్యుత్ బ్యాంక్ రైల్వే ఇన్సూరెన్స్ ప్రభుత్వ రంగాలలో ప్రైవేటీకరణ విధానాలను ఆపాలని. అంగన్వాడి సెంటర్ల వినియోగిస్తున్న బాల సంజీవిని యాప్‌లో మార్పు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ వర్కర్లు మంజుళ, రాజేశ్వరి, విజయలక్ష్మి, ఆనిమేటర్లు తిప్పేహనుమ, రామానాయక్ రాజు, ఆశ వర్కర్లు మంజమ్మ పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

విశాలాంధ్ర-బుక్కపట్నం: కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి ప్రభుత్వ ఇచ్చే పథకాలకు అర్హులుగా కల్పించాలని సిఐటియు నాయకులు రామకృష్ణ, బ్యాల్ల అంజి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో సిఐటియు అంగన్వాడి ఆధ్వర్యంలో స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఇన్చార్జి తహసిల్దార్ నరసింహులు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నాగరాజు, వెంకటేష్, సిద్దు, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మనెమ్మ, పాల్గొన్నారు.

కార్మికుల హక్కులను హరించవద్దు

విశాలాంధ్ర-అమరాపురం: కార్మికుల హక్కులు హరించవద్దని, ఆశ వర్కర్లు, అంగనవాడి కార్మికులను ఉద్యోగులుగా గుర్తించాలని, ఉపాది కూలీల పని దినాలను పెంచి పనులకు తగ్గ బిల్లులను వెంటనే చెల్లించాలని సిఐటియు మండల కార్యదర్శి మాబు ఖాన్ కోరారు. స్థానిక ప్రధాన బస్టాండ్ ఆవరణంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, ఆశా వర్కర్లు, రోడ్డుకు అడ్డంగా నేలపై కూర్చుని నిరసన తెలిపారు. మండల అంగనవాడీఅధ్యక్షులు నాగమణి. అమరాపురం మండల సెక్టార్ లీడర్ లక్ష్మీదేవి, అనసూయ, ఆశా వర్కర్ల అధ్యక్షులు లక్ష్మీదేవి పాల్గొన్నారు .

సార్వత్రిక సమ్మె విజయవంతం

విశాలాంధ్ర-రొద్దం: మండలంలోని అంగన్వాడి కార్యకర్తలు ఆయాలు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అంగన్వాడి, మధ్యాహ్న భోజన కార్మికులు ఆయాలు అశ కార్యకర్తలు పంచాయతీ కార్యదర్శులయిఐ కనీసం రూ26 వేలు వేతనం ఇవ్వాలని మానవహారం ఏర్పాటు చేసి సిఐటి నాయకులు ఫక్రోజిఐ డిమాండ్ చేశారు.

హక్కులను కాలరాస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

విశాలాంధ్ర-అమడగూరు: బస్టాండ్ ఆవరణలో సిపిఐ, సిఐటియు, మండల నాయకుల ఆధ్వర్యంలో అంగన్వాడి వర్కర్లు, ఆశ వర్కర్లు, రైతు కార్మికులు సమ్మెలో పాల్గొని సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలియజేశారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేయడం దుర్మార్గమని వాటిని వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. అంగన్వాడి, ఆశ, స్కీమ్ వర్కర్లకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు లక్ష్మీపతి, రామాంజనేయులు, రుద్రయ్య, శివన్న, గోవిందు, కిరణ్,అనీల్ పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకోవాలి

విశాలాంధ్ర-ముదిగుబ్బ: సిఐటియు ఆధ్వర్యంలో సిపిఎం నాయకులు, ఆవాజ్ కమిటీ సభ్యులు ర్యాలీ చేసి ఎన్టీఆర్ సర్కిల్లో రాస్తారోకో నిర్వహించారు. కాంట్రాక్ట్, కార్మికుల వెల్ఫేర్ బోర్డును పునరుద్ధరించి, ఆ నిధులు దారి మళ్లించకుండా కార్మికుల కోసం ఉపయోగించాలన్నారు, కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఆటో పెద్దన్న, సిఐటియు మండల కార్యదర్శి బండల వెంకటేశు, ఆవాజ్ కమిటీ మండల కార్యదర్శి బాబ్జాను, భాష, నౌషాద్, పాల్గొన్నారు.

లేపాక్షిలో ప్రశాంతంగా బంద్

విశాలాంధ్ర-లేపాక్షి: కార్మిక హక్కులు కాలరాస్తున్న లేబర్ కోడ్స్ రద్దు చేయాలని దేశ వ్యాప్తంగా సమ్మెలో భాగంగా బుధవారం ఏఐటియుసీ, సిపిఐ, సిఐటీయు నాయకులు బంద్ ప్రశాంతంగా నిర్వహించారు. స్థానిక తహసిల్దార్. ఎంపిడిఓ, బ్యాంకుల్లో పనిచేస్తున్న సిబ్బందిని బయటకు పంపించి సేవలను బంద్ చేసారు. సిపిఐ నాయకులు నారాయణరెడ్డి మాట్లాడుతు కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్ల పేరుతో కార్మికులను బానిసలుగా మారుస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ నాయకులు గోవిందప్ప, గౌతమ్, జగదీష్ పాల్గొన్నారు..

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, గురువారం 10, జూలై 2025

తాగునీటి సమస్య అధికారంలో ఉన్నప్పుడు గుర్తుకులేదా..!

ఎమ్మెల్సీ శివరామిరెడ్డి ప్రశ్నించిన టిడిపి నాయకులు

విశాలాంధ్ర-ఉరవకొండ: గత ఐదు సంవత్సరాలు వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఉరవకొండ పట్టణంలో ఎందుకు తాగునీటి సమస్యను పరిష్కరించలేదని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డిని టిడిపి నాయకులు ప్రశ్నించారు. బుధవారం స్థానిక టిడిపి పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మండల కన్వీనర్ విజయ్ భాస్కర్, పార్టీ సీనియర్ నాయకులు దేవినేని పురుషోత్తం, మాదినేని రామాంజనేయులు, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ మారెన్న పార్టీ మండల నాయకులు మోపిడి గోవిందు విలేకరులతో మాట్లాడుతూ వైసిపి పార్టీలో ఉనికి కోసం శివరామిరెడ్డి మాట్లాడుతున్నారని తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా ఉరవకొండ పట్టణంలో నెలకొన్న తాగునీటి సమస్యను మంత్రి పయ్యావుల కేశవ్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల కాలంలోనే పరిష్కరించారని దీనిని జీర్ణించుకోలేని ఎమ్మెల్సీ వై. శివరామిరెడ్డి 2022 సంవత్సరంలోనే తాగునీటి సమస్య పరిష్కారానికి గత ప్రభుత్వం 64 కోట్ల నిధులు మంజూరు చేసిందని ఆ ఘనత తమదే అని చెప్పుకునేందుకు ప్రయత్నించడం సిగ్గుచేటు అన్నారు. నిధులు మంజూరు అయి ఉంటే పనులు ఎందుకు చేయలేదని వారు ప్రశ్నించారు. ఎన్నికలకి ముందు మంత్రి పయ్యావుల కేశవ్ ఉరవకొండ పట్టణ ప్రజలు పడుతున్న తాగునీటి ఇబ్బందులను గుర్తించి అధికారంలోకి వచ్చిన వెంటనే ఉదిరిపికొండ నుంచి ఉరవకొండకు 18 కిలోమీటర్ల పైప్ లైన్ నిర్మాణం చేపట్టి వేగవంతంగా పనులు పూర్తిచేసి ఈనెల 7వ తేదీన పట్టణ ప్రజలకు నీళ్ళు అందించారని తెలిపారు. గతంలో కూడా ఉరవకొండ పట్టణంతోపాటు నియోజకవర్గం లోని అనేక గ్రామాలకు తాగునీటిని అందించిన ఘనత మంత్రి కేశవ్‌కే దక్కుతుందన్నారు. నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో కూడా అభివృద్ధి చేయడానికి మంత్రి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే హంద్రీనీవా ప్రధాన కాలువ వెడల్పు పనులను కూడా వేగవంతంగా చేపట్టడం జరిగిందని. నియోజకవర్గంలో ప్రతి ఎకరాకు కూడా నీటిని అందించాలన్న ఉద్దేశంతో మంత్రి కృషి చేస్తున్నారని తెలిపారు. 2014 సంవత్సరంలో టిడిపి అధికారంలో ఉన్నప్పుడు నియోజకవర్గంలో అన్ని చెరువులు కూడా నీటిని అందించారని సబ్సిడీతో డ్రిప్పు పరికరాలను కూడా రైతులకు అందించారని అలాగే మెగా డ్రిప్పు సౌకర్యాన్ని కూడా రైతులకు అందించేందుకు కృషి చేశారని తెలిపారు. అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న నియోజకవర్గ అభివృద్ధి కేశవ్ ధ్యేయంగా పనిచేస్తున్నారు అని తెలిపారు. గత ఐదు సంవత్సరాలు అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వం నియోజక అభివృద్ధికి ఏ ఒక్క పని అయినా చేశారా అని ప్రశ్నించారు. ఒక్క చెరువుకి అయినా నీ రు అందించారా అని ప్రశ్నించారు. వైసిపి అధికారంలో ఉన్నప్పుడు ఎమ్మెల్సీ శివరామిరెడ్డి సొంత గ్రామంలో కూడా ఒక్క అంగనవాడి టీచర్ పోస్ట్ కూడా ఇప్పించుకోలేని పరిస్థితిలో ఉన్నారని ఆ పార్టీలో ఆయన కు కేవలం ప్రోటోకాల్ కి మాత్రమే ఎమ్మెల్సీ పదవి ఇచ్చారని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో టిడిపి పార్టీ నాయకులు తిమ్మప్ప, సుంకన్న, రాజేష్, వరప్రసాద్, తాజుద్దీన్, రహంతుల్లా, తదితరులు పాల్గొన్నారు.

బడి పండగకు రారండోయ్..!

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: గత ప్రభుత్వ హయాంలో గాడితప్పిన విద్యావ్యవస్థను చక్కదిద్దేందుకు కూటమి ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంది. అందులో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో స్నేహపూర్వక వాతావరణం నెలకొ ల్పేందుకు 'మెగా పేరెంట్, టీచర్ మీటింగ్ లకు శ్రీకారం చుట్టింది. గతేడాది డిసెంబర్ 7న తొలి సమావేశం ఏర్పాటు చేయగా... ఈ విద్యా సంవ త్సరానికి సంబంధించి ఈ నెల 10న నిర్వహించేం దుకు నిర్ణయించింది. బొమ్మనహాళ్లి మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, జడ్పీ, ప్రభుత్వ, కస్తూరిబావిద్యాల యాల్లో పండగ వాతావరణంలో సమావేశాల నిర్వహణకు ఏర్పాట్లు చేశారు. విద్యార్థుల సంఖ్య ఆధా రంగా ప్రత్యేకంగా నిధులు సైతం కేటాయించారు.

" కార్యక్రమాలు ఇలా... : తల్లిదండ్రులు, దాతలు, పూర్వ విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, అధికారులకు తొలుత స్వాగతం పలుకుతారు. అనంతరం విద్యా సంబంధ అంశాలపై సమీక్షనిర్వహిస్తారు. పిల్లలతో పాటు, పెద్దలు సైతం తరగతి గదిలో కూర్చొని పిల్లల అభ్యసన సామ ర్థ్యాలపై చర్చిస్తారు. ఆహ్వానాలకు ఫ్లెక్సీలు కాకుండా చార్టులు వినియోగించనున్నారు. తల్లు లకు రంగవల్లులు, లెమన్ స్పూన్, కుర్చీలాటబీ తండ్రులకు టగ్ ఆఫ్ వార్, విద్యార్థులకు వివిధ విభాగాల్లో ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేస్తారు. విద్యార్థుల్లో స్ఫూర్తి నింపేందుకు ఉన్నత స్థానాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులతో మాట్లాడిస్తారు. అంతా కలిసి సహ పంక్తి భోజనాలు చేస్తారు.

వీహెచ్పి నాయకుని కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-తాడిపత్రి: విహెచ్పి మాజీ టౌన్ సెక్రటరీ డి.బాలకృష్ణ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించినట్లు విహెచ్పి నాయకుడు, విజయమని సేవ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు నిచ్చెనమెట్ల రాధాకృష్ణ చెప్పారు. ఆయన మాట్లాడుతూ పట్టణంలోని యల్లనూరు రోడ్డు దళితవాడలో నివసిస్తున్న విహెచ్పి మాజీ టౌన్ సెక్రటరీ డి. బాలకృష్ణ గత కొద్ది రోజుల క్రిందట గుండెపోటుతో మరణించారు. దీంతో ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటుందని తనకు విషయం తెలియగా తన వంతు సహాయంగా అందించడానికి విహెచ్పి మాజీ టౌన్ సెక్రటరీ డి. బాలకృష్ణ ఇంటి వద్దకు వెళ్లి ఆయన కుటుంబీకులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ తన వంతు సహాయంగా రూ.10వేలు ఆర్థిక సహాయం అందించానన్నారు. రాబోవు రోజుల్లో తన వంతు సహాయంగా డి.బాలకృష్ణ కుటుంబానికి సహాయ సహకారాలు అందిస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సింగిరి లక్ష్మీనారాయణ, నారాయణస్వామి, గంగాధర పాల్గొన్నారు.

పురవీధులలో ఊరేగిన శిరిడి సాయిబాబా

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణములోని రైల్వే కాలనీ కొత్తపేటలో గల షిరిడి సాయిబాబా ఆలయంలో ఈనెల 6వ తేదీ నుంచి పదవ తేదీ వరకు గురు పూర్ణిమ మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా అర్చకులు రాజా స్వామి, భక్తాదుల నడుమ ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మొదటి రోజు శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతమును, రెండవ రోజు సాయి సచ్చరిత్ర పారాయణం, మూడవరోజు హనుమాన్ చాలీసా పారాయణం, నాలుగవ రోజు శ్రీ సాయి నామ స్మరణ భజన వందలాదిమంది భక్తాదుల నడుమ ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం సాయంత్రం షిరిడి బాబా చిత్రపటాన్ని ప్రత్యేక పల్లకిలో వివిధ పూలమాలలతో అలంకరించి పట్టణంలోని పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. అనంతరం రాజా స్వామి గురుపూర్ణిమ వేడుకలు యొక్క విశిష్టతను భక్తాదులకు వివరించారు. నేడు గురుపూర్ణిమ సందర్భంగా ప్రత్యేక పూజలు కాకడ హారతి బాబా వారి సత్య వ్రతము పెద్ద ఎత్తున అన్నదానం సాయిబాబా మెగా రక్తదాన శిబిరము కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వేడుకల్లో పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

ఎంజెపి కళాశాల ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-గుడిబండ : మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతి రావు పూలే బాలికల కళాశాలను తహసీల్దారు శ్రీధర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన బాలికలకు అందిస్తున్న సౌకర్యాల గురించి ప్రిన్సిపాల్ ప్రసాద్‌ను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. తదనంతరం వంటశాలను పరిశీలించి వంటశాల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ క్రమంలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మంచి ఫలితాలు సాధించి మండలానికి, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ క్రిష్ణమూర్తి, అధ్యాపకులు శివలింగప్ప తదితర కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

మైదుగోళంలో రెండు ఇళ్లల్లో చోరీ..

విశాలాంధ్ర-లేపాక్షి: మండలంలోని మైదుగోళం గ్రామంలో మంగళవారం రాత్రి రెండు ఇళ్లల్లో బంగారు నగలతో పాటు నగదు, కిరాణా షాపులో నగదును గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారు. ఈ మేరకు బుధవారం సాయంత్రం బాధితులు శాంతమ్మ, బేబీశ్యామలా పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా వున్నాయి. గత 10 రోజుల క్రితం మా గ్రామంలో జరిగిన హత్య నేపథ్యంలో మా రెండు కుటుంబాల వారు గ్రామం వదలి వెళ్లినట్టు తెలిపారు. అయితే తాము గ్రామంలో లేని విషయాన్ని తెలుసుకున్న గుర్తు తెలియని వ్యక్తులు అదునుగా భావించి చోరీకి పాల్పడద్దారని తెలిపారు. అయితే శాంతమ్మ ఇంటికి తాళాలను పగులగొట్టి ఇంటిలో ఉన్న బీరువాలో రూ. 40 వేలు నగదు. రెండు జతల బంగారు కమ్మలు, బంగారు మాంగళ్యం చైను దొంగలించారన్నారు. అదేవిధంగా ఇంటి పక్కన వున్న కిరాణా షాపులో ఉన్న రూ.20 వేలు నగదు అపహరించారని పేర్కొన్నారు. బేబీ శ్యామల ఇంటిలో రూ.1.50 లక్షల నగదుతో పాటు 4 జతల కాలు చైన్లు, రెండు జతల బంగారు.కమ్మలు దొంగలించారని తెలిపారు. తమకు న్యాయం చేయాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు.

కార్మికుల వ్యతిరేక జీవోలను రద్దు చేయాలి

విశాలాంధ్ర-గుడిబండ : దేశవ్యాప్తంగా జరిగిన సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం మండల కేంద్రమైన గుడిబండలో కార్మిక సంఘాలు సమ్మెను నిర్వహించాయి. ఈ సందర్భంగా స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం నుండి బస్టాండ్ వరకు భారీ ర్యాలీగా వెళ్లి బస్టాండ్లో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగనవాడి, ఆశ వర్కర్లు యానిమేటర్లతో వెట్టి చాకిరి చేయించుకుని చాలీచాలని వేతనాలు ఇచ్చి వారి జీవితాలతో చెలగటమాడుతున్నాయని ఇది ఎంత మాత్రం సమంజసం అని వారు ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ కార్యదర్శి మహాదేవమ్మ, కోశాధికారి లక్ష్మీదేవి, ఆశ వర్కర్ల యూనియన్ నాయకులు అంజమ్మ ,లక్ష్మమ్మ, ఐకెపి యానిమేటర్స్ యూనియన్ నాయకులు గంగభూషణ్, సుజాత, సుందరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్థాయిలో పటిష్టంగా ఉంటేనే అధికారం సాధ్యం

విశాలాంధ్ర-గుడిబండ: కూటమి ప్రభుత్వం చేసిన మోసాలను దగాలను ప్రజలకు వివరించేందుకు వైసీపీ కార్యకర్త నాయకులు పనిచేయాలని జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిని చేసేంతవరకు అందరం సమిష్టిగా కృషి చేద్దామని పార్లమెంట్ ఇంచార్జ్ రమేష్ రెడ్డి వైసీపీ రాష్ట్ర పరిశీలకులు వజ్ర భాస్కర్ రెడ్డిలు పిలుపునిచ్చారు. మండలంలోని శంకరగల్లు రాళ్లపల్లి తదితర గ్రామపంచాయతీ కేంద్రాల్లో వైఎస్ఆర్సిపి కార్యకర్తల సమావేశం బుధవారం నిర్వహించారు. గుడిబండ మండలం కన్వీనర్ డి ఎల్.యంజార్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ వైసీపీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సందేశాన్ని పార్టీ శ్రేణులకు ప్రజలకు ముఖ్యంగా యువతకు మహిళలకు రైతులకు అందించడమే ఈ కార్యక్రమ ఉద్దేశమని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మడకశిర నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప, రాష్ట్ర మహిళా విభాగం జనరల్ సెక్రెటరీ మధుమతి రెడ్డి, జిల్లా అధ్యక్షురాలు నాగమణి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనంద రంగారెడ్డి ,రాష్ట్ర ఒక్కరికి సంఘం అధ్యక్షులు రంగే గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి జిబి శివకుమార్, గుడిబండ సర్పంచ్ జీబీ కరుణాకర్ గౌడ్, తాలూకా బూత్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున్ రెడ్డి,ఐదు మండలాల కన్వీనర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులు పంటల బీమా కోసం దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర-రాప్తాడు: 2025 ఖరీఫ్ సీజన్ కు సంబంధించి పంటల బీమా కోసం రైతులు దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయాధికారి కృష్ణ చైతన్య సూచించారు. ఇందుకుగాను రైతులు బ్యాంకులలో రుణం రెన్యూవల్ ద్వారా, కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా కానీ, రైతులు స్వయంగా ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పోర్టల్ నందు పంటల బీమాను నమోదు చేసుకోవచ్చన్నారు. బుధవారం రాప్తాడు 1, 2 రైతు సేవా కేంద్రాల్లో రైతు సేవ కేంద్రాల పరిధిలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఏఓ కృష్ణచైతన్య రైతులకు అవసరమైన సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి దివ్య ,ఏఈఓ రంజిత, వీహెచ్ఏ సోనియా, వీఏఏ శ్రీనివాసులు ఎంపీఈఓ పద్మ పాల్గొన్నారు.

కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

విశాలాంధ్ర - ఆగళి : వివిధ శాఖలో పనిచేస్తున్న కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం రూ.26వేలు అందించాలని అంగన్వాడి అధ్యక్షురాలు గీతాబాయి ఉపాధ్యక్షురాలు జయమ్మ ఇనుగులూరు క్లస్టర్ అధ్యక్షురాలు సుశీలమ్మ ఆగలి క్లస్టర్ వెంకమ్మ డిమాండ్ చేశారు. దేశవ్యాప్త సమ్మెలో భాగంగా సిఐటీయు ఆధ్వర్యంలో బుధవారం ఆగళిలో సమ్మె నిర్వహించారు. పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించి మానవహారంగా ఏర్పడ్డారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాహసిల్దార్ సుబ్బారావుకు అందజేశారు ఈ ధర్నా కార్యక్రమంలో అంగన్వాడీ ఆయాలు కార్యకర్తలు అనుబంధ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాబు షూరిటీ.. మోసం గ్యారెంటీ

విశాలాంధ్ర-గుడిబండ : మండల కేంద్రంలోని వైసిపి మండల అధ్యక్షుడు యంజార్ గౌడ్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ సర్కిల్లో రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం బాబు షూరిటీ మోసం గ్యారంటీ కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైసిపి హిందూపురం పార్లమెంట్ అబ్జర్వర్ రమేష్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వజ్ర భాస్కర్ రెడ్డి, మాజీ మంత్రి నరసే గౌడ్, ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో మడకశిర సమన్వయకర్త ఈరలక్కప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి జిబి శివకుమార్, జడ్పిటిసి భూతరాజు, స్థానిక సర్పంచ్ జీబీ కరుణాకర్ గౌడ్, తదితర వైకాపా నాయకులు పాల్గొన్నారు.

సింగల్ విండో అధ్యక్షుడిగా కుమారస్వామి

విశాలాంధ్ర - ఆగళి : అగలి మండల సింగల్ విండో అధ్యక్షుడిగా కుమారస్వామిని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కుమారస్వామి గత 10సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడిగా పనిచేశారు. ఆయన సేవలను గుర్తించిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామి సింగిల్ విండో అధ్యక్షుడిగా నియమించారు. అదేవిధంగా ఆగలి మండల క్లస్టర్ ఇన్చార్జిగా డొక్కల పల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ శివకుమార్ను ఎన్నుకున్నారు. గతంలో సర్పంచ్ గాను మండల్ క్లస్టర్ ఇంచార్జిగాను పనిచేశారు ఈయన సేవలను గుర్తించి రెండవసారి మండల క్లస్టర్ అధ్యక్షునిగా నియమించారు. వీరిని నియమించినందుకు జడ్పిటిసి ఉమేష్ మండల కన్వీనర్ మదూడి తిప్పేస్వామి నాయకులు కార్యకర్తలు అభిమానులు అభినందనలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ప్రజలకు నాయకులకు సహాయ సహకారాలు అందిస్తూ పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామన్నారు.

వీరభద్రుని సేవలో సజ్జనార్..

విశాలాంధ్ర-లేపాక్షి : ప్రముఖ పర్యాటక కేంద్రమైన లేపాక్షి దేవాలయంలో వీరభద్రుని సేవలో తెలంగాణ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ దంపతులు పాల్గొన్నారు. బుధవారం ఉదయం దుర్గా వీరభద్ర ఆలయాన్ని సందర్శించిన ఆయన ఆలయ చుట్టూ ప్రదక్షిణలు చేశారు. అనంతరం దుర్గా వీరభద్ర స్వాములకు అభిషేకార్చనలు మహా మంగళహారతి పూజల్లో పాల్గొన్నారు. అనంతరం వీరభద్ర దుర్గాదేవి అమ్మవారికి బంగారు మీసాలు విభూది బొట్టు మాంగళ్యం ముక్కు నెత్తును ఆలయ కమిటీ చైర్మన్ సి రమా నందన్ ఆలయ కార్యనిర్వహణ అధికారి నరసింహమూర్తి చేతులకు అందజేశారు. అనంతరం దేవాదాయ ధర్మాదాయ శాఖ తరపున తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వాద మండపంలో ఆశీర్వాదం చేశారు. అనంతరం ఆలయ చైర్మన్ సజ్జనార్ దంపతులకు ఘనంగా సన్మానించారు. అన్నదాన భవనంలో కమిటీ సభ్యులతో కలిసి నిర్వహణపై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్వాడి కమిటీ రద్దు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ధర్మవరం ప్రాజెక్ట్ అంగన్వాడీ కమిటీ కమిటీని సిఐటియు కార్యాలయంలో ఏకగ్రీవంగా రద్దు చేశారు. ఈ సందర్భంగా పెద్దన్న, జేవి రమణ, అయూబ్ కాళ్లు మాట్లాడుతూ ధర్మవరం ప్రాజెక్ట్ అంగన్వాడీ కమిటీని కొన్ని అనివార్య కారణాల వలన, సిఐటయు జిల్లా కమిటీ, స్థానిక కమిటీ చర్చించి రద్దు చేస్తున్నామని వారు తెలిపారు. ప్రస్తుతం కొనసాగుతున్న అధ్యక్ష ,కార్యదర్శులతో పాటు సెక్టార్ లీడర్లను పూర్తి కమిటీని రద్దు చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా త్వరలోనే నూతన ప్రాజెక్టు కమిటీని సీఐటీయూ ఆధ్వర్యంలో ప్రకటిస్తామని తెలిపారు.నాయకులు ఆదినారాయణ, హైదర్ వలీ, చంద్రకళ, గంగరత్న,గోవిందమ్మ, వేదవతి, అరుణ, తదితరులు పాల్గొన్నారు.

డ్రిప్ ఇరిగేషన్‌తోనే నీటి ఆదా.. పంటలు దిగుబడి

విశాలాంధ్ర-నల్లమాడ: మండలంలోని వ్యవసాయ రైతులు బోరు బావులు కింద సాగు చేసే రైతులు డ్రిప్ ఇరిగేషన్ తోనే నీటి ఆదాతో పాటు దిగుబడి సాధించవచ్చునని పుట్టపర్తి డ్రిఫ్ ఇరిగేషన్ ప్రాజెట్ డైరక్టర్ సుదర్శన్,ఉద్యానవనం జిల్లా అధికారి చంద్రశేఖర్‌లు పేర్కొన్నారు. బుధవారం ఎఫ్ పీఓ కార్యాలయంలో మామిడి తోటలు పునరుద్ధరణ పథకం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా ఉద్యాన శాఖ జిల్లా అధికారి చంద్రశేఖర్, అగ్రికల్చ ర్అధికారి నవీన్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రిఫ్ ఇరిగేషన్ పథకం ద్వారా ఎస్సీ,ఎస్టీ రైతులు 5 ఎకరములు లోపు వున్నవారికి ఉచిత డ్రిఫ్ ఇరిగేషన్ ప్రభుత్వం మంజూరు చేస్తోందన్నారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ ఉద్యోగులకు సబ్సిడితో డ్రిఫ్లు పంపిణీ 90 శాతం,50 శాతం చేస్తామన్నారు. తోటలు పునరుద్ధరణ పథకం ద్వార మామిడి తోటలు కత్తిరించడం, అంట్లు కట్టించడం, చనిపోయిన చెట్లు కు జీవనం పోయడం తదితర అంశాలపై మాట్లాడారు.

మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్‌కు ప్రముఖులు రాక

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు జరుగు మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 2.0కు ముఖ్య అతిథిగా రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ హాజరు కానున్నారు. ఈ సమావేశాన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు పూర్వ విద్యార్థులు కళాశాల అభివృద్ధికి సహకరించిన అభివృద్ధి ప్రదాతలు ఈ పేరెంట్స్ టీచర్స్,మీటింగ్‌కి హాజరై కాలేజీ అభివృద్ధి కోసం, ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి సలహాలు సూచనలు ఇవ్వాలని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ కళాశాల ప్రిన్సిపల్ సుదర్శన్, లెక్చరర్స్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాఘవయ్య, మరియు ఉపాధ్యాయులు సంయుక్తంగా ప్రకటనలో తెలిపారు.

అమరాపురంలో పొలం బడి పిలుస్తోంది

విశాలాంధ్ర-అమరాపురం: అమరాపురం మరియు మద్దనకుంట గ్రామంలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి మంజునాథ్ తెలిపారు. పంటల బీమాకు రైతులు తమ తమ సచివాలయంలో నమోదు చేసుకోవాలన్నారు. ఈ ఏడాది ఖరీఫ్ లో జూలై నెల ఆఖరి వరకు పంటలు వేసుకోవచ్చని రైతులకు సూచించారు. అరకొర వర్షాలకు విత్తనాలు వేసుకోవద్దని మంచి తేమ ఉన్న ప్పుడే పంటలు వేసుకోవాలన్నారు. సత్యసాయి జిల్లాలో వాతావరణ ఆధారిత బీమా లో వేరుశనగ, పత్తి, దానిమ్మ, టమోటా, మరియు చీని పంటలకు బీమా అందుతుందన్నారు. జూలై 15 లోపు రైతులు బ్యాంకులను సంప్రదించి పంటల బీమా చేసుకోవాలన్నారు. పంట రుణాలు తీసుకున్న వారు మీ సేవలో కానీ జాతీయ క్రాప్ బీమా పోర్టల్ లో నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రధానమంత్రి పంటల భీమా కింద జిల్లా యూనిట్ గా రాగి, ఆముదం. మండల స్థాయి యూనిట్గా వరి, మొక్కజొన్న, గ్రామస్థాయి యూనిట్ గా కంది పంటను పరిగణించారన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ అధికారి తెలిపారు.

అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తా..

విశాలాంధ్ర-ధర్మవరం: ఎన్డీఏ ప్రభుత్వ అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని బిజెపి పట్టణ అధ్యక్షుడు జింకా చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా జింకా చంద్రశేఖర్ పుట్టినరోజు వేడుకలను బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ మంత్రి ఇన్చార్జ్ హరీష్ కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు అని తెలియజేశారు. తదుపరి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం ఒక సంవత్సర పాలనలో రాష్ట్ర ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను అందించిందని, ప్రజలు కూడా సంతృప్తిగా ఉన్నారని తెలిపారు. మరో నాలుగు సంవత్సరాలలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ధర్మవరం నియోజకవర్గం మరింత అభివృద్ధి బాటలో నడుస్తుందని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబులేష్, డోలా రాజారెడ్డి, గిర్రాజునగేష్, శ్యామ్ రావు, అధిక సంఖ్యలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

గురు పూర్ణిమ మహోత్సవ వేడుకలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణములోని పుట్టపర్తి రోడ్ సాయి నగర్ లో వెలిసిన సాయిబాబా దేవాలయంలో ఈనెల 10వ తేదీ నుండి 11వ తేదీ వరకు రెండు రోజులు పాటు గురు పూర్ణిమ మహోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు షిరిడి సాయి బాబా సేవా సమితి అధ్యక్షులు వీరనారాయణ, ఉపాధ్యక్షులు నారాయణ రెడ్డి, కార్యదర్శి రామలింగయ్య, ఉప కార్యదర్శి నాయుడు, కోశాధికారి సూర్యనారాయణ, డైరెక్టర్ సూర్య ప్రకాష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గురు పూర్ణిమ వేడుకలను కమిటీ, భక్తాదులు, దాతల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. పదవ తేదీన కాకడ హారతి ,అభిషేకం, అఖండ సాయి నామ సంకీర్తన, సత్యనారాయణ స్వామి వ్రతము, బాబా వారి పాద నమస్కారం కార్యక్రమాలు ఉంటుందని తెలిపారు. తదుపరి అన్నదాన కార్యక్రమం, పవలింపు సేవ ఉంటుందన్నారు. 11వ తేదీన కాకడ హారతి, అభిషేకం, బాబాకు లక్ష కుసుమార్చన ధూప్ హారతి, సేజ రతి అనే కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. గురు పూర్ణిమ వేడుకలకు కావలసిన ఏర్పాట్లు అన్నీ కూడా పూర్తి చేయడం జరిగిందన్నారు. భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ వేడుకలను విజయవంతం చేయాలని తెలిపారు.

ధూప దీప నైవేద్యానికి రూ.2 లక్షల అందజేత

విశాలాంధ్ర-లేపాక్షి: మహాశివరాత్రి ఉత్సవాల సమయంలో ఉత్సవాల నిర్వహణకు మూడు లక్షల రూపాయలు అందజేస్తామన్నమాట ఈరోజుతో పూర్తయింది అన్నదాన కమిటీ సభ్యులు తెలిపారు. బుధవారం ఉదయం లేపాక్షి లోని దుర్గా వీరభద్ర అన్నదాన భవనంలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నరసింహమూర్తికి కమిటీ సభ్యులు రెండు లక్షల చెక్కును అందజేశారు.అయితే శివపార్వతుల పూల పల్లకి లక్ష రూపాయలు గతంలోనే అందజేసినట్టు వారు తెలిపారు. భవిష్యత్తులో దేవాలయ పూజలు సహాయ సహకారాలు అందిస్తామని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. అన్నదాన కమిటీ సభ్యులు దేవాదాయ ధర్మాదాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

పంటల భీమాకు నమోదు చేసుకోండి

విశాలాంధ్ర-గుడిబండ: మండల పరిధిలోని మోరబాగల్, తాళికెర, గుణేమోరబాగల్, యస్ రాయపురం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి వీర నరేష్ బుధవారం తెలిపారు. బ్యాంకులో పంట రుణాలు తీసుకున్న వారు జులై 15వ తేదీలోపు బ్యాంకులను సంప్రదించి పంటల భీమాలో నమోదు చేసుకోవాలని తెలిపారు. పంట రుణాలు తీసుకోలేని వారు మీ సేవాలో కానీ నేషనల్ క్రాప్ ఇన్సూరెన్స్ పోర్టల్ నమోదు చేసుకోవచున్నారు. ప్రధాన మంత్రి ఫసల్ భీమా కింద జిల్లా యూనిట్‌గా రాగి, ఆముదం మండల స్థాయి యూనిట్‌గా వరి మొక్కజొన్న,గ్రామ స్థాయి యూనిట్‌గా కంది పంటను పరిగణించారు. ఈ అవకాశాన్ని మండలంలోని రైతులు, కౌలు రైతులు సద్వినియోగం చేసువాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు మంజుల, శారద రైతు సేవ కేంద్రం అధికారులు నరసింహామూర్తి, ఆయా గ్రామా రైతులు పాల్గొన్నారు.

జగన్ ముఖ్యమంత్రి చేయడమే ధ్యేయం

విశాలాంధ్ర-గుడిబండ : మండలం పరిధిలోని శంకరగల్లు రాళ్లపల్లి గ్రామపంచాయతీలలో వైసీపీ పార్లమెంట్ పరిశీలకులు రమేష్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వజ్ర భాస్కర్ రెడ్డి మాజీ మంత్రి నరసే గౌడ్, మాజీ ఎమ్మెల్యే వైట్ ప్రభాకర్ రెడ్డి, మడకశిర సమన్వయకర్త ఈరలక్కప్ప,జిల్లా ప్రధాన కార్యదర్శి జిబి శివకుమార్, మండల అధ్యక్షుడు డిఎల్ యాంజారే గౌడ్‌ల ఆధ్వర్యంలో గ్రామ కమిటీల ఏర్పాటు చేశారు. రమేష్ రెడ్డి, వజ్ర భాస్కర్ రెడ్డిలు మాట్లాడుతూ కార్యకర్తలు జగన్ ముఖ్యమంత్రి చేయడమే ధ్యేయంగా పనిచేయాలని సూచించారు.

ఘనంగా ఉద్యోగులకు సన్మానం

విశాలాంధ్ర-గుంతకల్లు: కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సుపరిపాలనలో వార్డ్‌లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు అందవేసే విషయంలో ఎనలేని కృషి చేసినటువంటి గుంతకల్లు పట్టణంలో 22వ వార్డు 19వ సచివాలయం అధికారులు బదిలీపై వెళుతున్న సందర్భంగా 22వ వార్డు కూటమి నాయకులు సచివాలయం అధికారులను వారు చేసిన సేవలు కొనియాడుతూ వారిని శాలువా పూలమాలలు వేసి స్వీట్లు పంచుతూ ఘనంగా సన్మానించడం జరిగినదినీ అన్నారు. ఈ కార్యక్రమంలో 22వ వార్డ్ కూటమి నాయకులు గుజిరి మొహమ్మద్ కాజా, బిజెపి నాయకులు కొలిమి రామాంజనేయులు, వలిభాష,పజ్జులు రెహ్మాన్, గుజిరి సురేష్,మాజీ కౌన్సిలర్ యాస్మిన్ ,యూసుఫ్, సైఫుల్లా, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రామనపల్లిలో పొలం పిలుస్తోంది

విశాలాంధ్ర - అగళి : మండల పరిధిలోని నరసాంభూది, రామనపల్లి, కసాపురం, జిజిహళ్లి, గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి నాగరాజ్ పాల్గొని రైతులతో మాట్లాడుతూ వ్యవసాయం అనుబంధ శాఖలకు సంబంధించిన వివిధ రకాల పథకాలకు పంటల బీమా,విత్తన శుద్ధి, కౌలు రైతులు కార్డులు పంట నమోదు తదితర అంశాలను అయన వివరించారు. పత్తి వేరుశనగ వక్క కూరగాయలు పూల పంటల రైతులతో కలిసి పంట పొలాలను పరిశీలించారు. వర్షాభావ కారణంగా రైతులు సాగు చేసి పంటలకు నూతన యజమాన్య పద్ధతులను సస్యరక్షణ పద్ధతులను పాటించి అధిక దిగుబడి సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అనుబంధ శాఖ అధికారులు రైతులు రైతు సేవ కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రస్తా విషయంలో ఘర్షణ

విశాలాంధ్ర-కొత్తచెరువు: మండల పరిధిలోని బండ్లపల్లి గ్రామంలో పీర్ల పండుగ సందర్భంగా మంగళవారం రస్తా వివాదంలో ఇరువర్గాలు ఘర్షణ పడగా వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని సిఐ మారుతి శంకర్, తెలిపారు. నారాయణపురం గ్రామం మధ్యలో బండ్లపల్లికి వెళ్లే రహదారి విషయంలో రెండు వర్గాలవారు ఘర్షణపడి తీవ్రంగా దూషించుకున్నారు ఈ విషయం పోలీసులకు తెలియడంతో సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించి. ఇరు వర్గాలపై కేసులు నమోదు చేశారు.

విద్యార్థులకు మొక్కలు పంపిణీ

విశాలాంధ్ర-పామిడి : పట్టణంలోని నలంద ప్రైవేట్ పాఠశాల యందు విద్యార్థులకు జిల్లా బిజెపి పార్టీ ఉపాధ్యక్షురాలు పూజరి.లక్ష్మీదేవి విద్యార్థులకు నాలుగు వందల మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఇంటి ఆవరణలో మొక్కలు నాటి పెంచాలని, మొక్కలు పెరిగి పెద్దగయితే ఇంటిల్లపాదికి కాలుష్యం లేని ప్రకృతి వాతావరణం లభించి ఆరోగ్యంగా ఉంటారని, నేటి పిల్లలు రేపటి పౌరులు లాగా నేటి మొక్కలు రేపటి చెట్లుగా, వటవృక్షములుగా మారుతాయని, చెట్టు దేశ ప్రగతికి మెట్లని విద్యార్థులకు బోధించారు. ప్రతి ఒక్కరు చెట్లను పెంచుదాం ఆహ్లాదకరమైన ప్రకృతి దేశముగా మార్చుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో పూజారి లక్ష్మీదేవి నలంద స్కూల్ డైరెక్టర్ రవి మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

పేరెంట్స్ సమావేశం విజయవంతం చేయండి

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: ఈనెల 10న అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశం ఉంటుందని ఎంఈఓ , మల్లికార్జున బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. . ఎంఈఓ మాట్లా డుతూ ఈసమావేశంలో ప్రధానంగా విద్యా ర్థుల ప్రతిభను తల్లిదండ్రులకు వివరించడం విద్యాభివృద్ధిలో విద్యార్థుల తల్లిదండ్రుల భాగస్వామ్యం పెంచడం తదితర అంశాలపై చర్చించనున్నట్లు తెలిపారు.

నేడు ఉరవకొండకు మంత్రి పయ్యావుల కేశవ్

విశాలాంధ్ర-ఉరవకొండ: గురువారం ఉదయం 10 గంటలకు ఉరవకొండ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో నిర్వహించే మెగా పేరంట్ టీచర్స్ మీటింగ్ 2.0 కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పాల్గొంటున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు.

ఇంటింటా చెత్త సేకరణ జరుగుతోందా..!

విశాలాంధ్ర-రాప్తాడు: గ్రామంలో ప్రతిరోజూ ఇంటింటా చెత్త సేకరణ జరుగుతోందా అని ప్రజలను జెడ్పీ సీఈఓ జి.శివ శంకర్ ఆరా తీశారు. రాప్తాడు పంచాయతీలో బుధవారం ఇల్లిల్లూ తిరుగుతూ ప్రతిరోజూ పారిశుద్ధ్య కార్మికులు ఇళ్ల వద్దకు వచ్చి తడి, పొడి చెత్తను సేకరిస్తున్నారా అని అడిగారు.తాగునీటి నాణ్యతను పరీక్షలు చేయించారు. కార్యక్రమంలో జెడ్పీ డిప్యూటీ సీఈఓ వెంకటసుబ్బయ్య, ఎంపీడీఓ బి.విజయలక్ష్మి, ఈఓఆర్డీ ఆనంద ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి ప్రేమ కుమార్, రాప్తాడు సర్పంచ్ సాకే తిరుపాల్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ సరస్వతి పాల్గొన్నారు.

జనరేటర్ రింగులో పడి వ్యక్తి దుర్మరణం

విశాలాంధ్ర-కొత్తచెరువు : అనంతపురానికి చెందిన రాజశేఖర్, మండల పరిధిలోని పోతులకుంట గ్రామ సమీపంలోనే జరుగుతున్న హంద్రీనీవా కాలువ పనులలో డ్రైవర్‌గా పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకునేవారు. అయితే ఈచర్ వాహనంలో ఉండే జనరేటరు అశోక్, అనే వ్యక్తి యజమాని జనరేటర్‌కు నీళ్లు పోయాలని ఆదేశించడంతో అతను నీళ్లు పోస్తుండగా కాలుజారి జనరేటర్ రింగులో పడడంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. కర్నూలు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఈనెల 7వ తేదీ అతను మృతి చెందాడు.మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఆయన పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సిఐ మారుతి శంకర్ ,తెలిపారు.